





మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 7 | మే | 2026 | పేజీలు 7 | www.manamepaper.com


# ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి

## ఎస్పీ శరత్ చంద్ర పవార్

2

రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.జిల్లాలో బారి వాహనాలు (లారీలు) కారణంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం, డ్రైవర్లతో బుధవారం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం నిర్లక్ష్యపు డ్రైవింగ్, అధిక వేగం,అలసటతో వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్లనే జరుగుతున్నాయని తెలిపారు.

*- నల్గొండ- మే 6 (మనం ప్రతినిధి)*



# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి.. దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ ఉపకరణాలు పంపిణీ

**మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా గారి ఆధ్వర్యంలో.వికలాంగుల కార్పొరేషన్.మరియు అలింకో (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా) వికలాంగులకు. వయోవృద్ధులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం ద్వార దఫా దఫాలుగా పంపిణీ చేస్తున్నామని ఇంకా పరికరాలు రాని వారు బాధ పడొద్దని త్వరలో మిగిలిన దివ్యాంగులకు అందరికి లబ్ది చేకూరేటట్లు చూస్తానని తెలియజేశారు.ఇప్పుడు సప్లై చేయబడుతున్న ఉపకరణాలు పంపిణీ పారదర్శకంగా జరిగిందని తెలిపారు.**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 6 (మనం న్యూస్) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో దివ్యాంగుల కోసం ఇంత విస్తృత స్థాయిలో సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే దివ్యాంగురాలు రజనీకి ఉద్యోగం కల్పించే ఫైల్పై తొలి సంతకం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దేనని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల్లో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్స్, ఉన్నత విద్యలో ఐదు శాతం రిజర్వేషన్, ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం, రాజీవ్ యువ వికాసంలో ఐదు శాతం రిజర్వేషన్ లని

- మిగతా 2లో..

# అక్రమ రవాణా నిర్మూలనకు చెక్ పోస్టులు

## ప్రతి వాహనం క్షుణ్ణంగా తనిఖీ చేయాలి : ఎస్పీ నరసింహ

**పశువుల అక్రమ రవాణా, ఇసుక, వరి ధాన్యం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసు శాఖ పటిష్ట నిఘా ఉంచినదని ఎస్పి తెలిపినారు. జిల్లా వ్యాప్తంగా 7 చెక్ పోస్టులలో 24 గంటలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికిచేస్తునట్లు తెలిపారు. మోతే పోలీస్ స్టేషన్ పరిధి మామిళ్లగూడెం టోల్గేట్ వద్ద అంతర్ జిల్లా చెక్ పోస్ట్ జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు సందర్శించి వాహనాల తనిఖీలను పరిశీలించారు.**

సూర్యాపేట మే 06 (మనం ప్రతినిధి) : చెక్ పోస్ట్ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సాధారణ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా

- మిగతా 2లో..



# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది




మొదటి పేజీ తరువాయి

దివ్యాంగుల సంక్షేమ ఆత్మగౌరవ ప్రతీక రేవంతన్న కల్పించారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇద్దరు దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే కళ్యాణ లక్ష్మీతో పాటు అదనంగా వివాహ ప్రోత్సాహక బహుమతి కింద రూపాయలు రెండు లక్షలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని పేర్కొన్నారు. ప్రస్తుతం 40 శాతం వైకల్యం ఉన్నవారికి కూడా స్కూటీలతో పాటు ఉపకరణాలు వాహనాలు అందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల ప్రతిభను ప్రోత్సహించడంలో భాగంగా, వరంగల్ కు చెందిన పారా అథ్లెట్ జివాంజి దీప్తి ఒలంపిక్స్ లో పథకం సాధించిన సందర్భంగా రూపాయలు ఒక కోటి నగదు బహుమతితో పాటు ఉద్యోగం 500 గజాల ఇంటి స్థలం కూడా ఇచ్చిన గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు దివ్యాంగ చిన్నారులకి శస్త్ర చికిత్సలు చేసి సాధారణ వ్యక్తులుగా మార్చడం కోసం ఒక యజ్ఞం లా బాల భరోసా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ దివ్యాంగుల జీవితాల్లో వెలుగును నింపుతూ రక్షణ కవచంలా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి దివ్యాంగుల రక్షకుడని అన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్రీయుత భాస్కర్ రావు గారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం మంచి పరిణామం అని దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో. పంపిణీ చేసిన ఉపకరణాలు. కార్పొరేషన్ ద్వారా 68. అలింకో సంస్థ ద్వార 518 మందికి పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో. జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు. గ్రంథాలయ సంస్థల ఛైర్మన్ శ్రీ అవేజ్ చిస్తి. లోకల్ ఈడి డీ ఎస్ రావు. సి డి పి ఓ లు వెంకట రమణ. శైలజ. స్వరాజ్యం. నాజీ. జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది. అలింకో సిబ్బంది. 600 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

నల్గొండ- మే 6 (మనం ప్రతినిధి) : ముఖ్యంగా బారి వాహనాల ప్రమాదాలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని, అందువల్ల డ్రైవర్లు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ప్రతి డ్రైవర్ డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని సూచించారు.అంటే మనం సురక్షితంగా డ్రైవ్ చేయడమే కాకుండా ఇతర వాహనదారుల పొరపాట్లను ముందుగానే అంచనా వేసి ప్రమాదాలను నివారించే విధంగా అప్రమత్తంగా వాహనం నడపడం ఇది ముఖ్యంగా లారీలు వంటి బారి వాహనాలు నడిపే డ్రైవర్లకు అత్యంత అవసరమని చెప్పారు.ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరిస్తూ లైన్ డిసిప్లిన్ పాటిస్తూ,నిర్దేశిత వేగ పరిమితి పాటించాలని అన్నారు.వాహనాలు ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయకూడదని అన్నారు.అలాగే మెకానికల్ సమస్య,ఏ ఇతర సమస్యలు వచ్చి వాహనం రోడ్డుపై నిలిపివేయాల్సివచ్చినప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ కోన్స్, రిఫ్లెక్టర్ స్టిక్కర్లు, ఇండికేటర్లు ఉపయోగించి ఇతర వాహనదారులకు హెచ్చరిక ఇవ్వాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో జాతీయ రహదారి టోల్ ఫ్రీ నంబర్ 1033 కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు.డ్రైవర్లు ప్రతి రెండు గంటలకు ఒకసారి విశ్రాంతి తీసుకోవాలని,ప్రయాణానికి ముందు వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయాలి (బ్రేకులు, టైర్లు, లైట్లు, ఇండికేటర్లు) వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలపకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు.ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ప్రమాదాలు నియంత్రణకు బారి వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు.ఈ సమయాలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా మద్యం సేవించి డ్రైవింగ్ అధిక వేగం అనధికారిక పార్కింగ్ ఇలాంటి కేసుల్లో లైసెన్సుల రద్దు, వాహనాల సీజ్ వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి రహవీర్ పథకం కింద ప్రోత్సాహక నగదు అందజేయబడుతుందని తెలిపారు.మొదటిసారి రూ.25,000,రెండోసారి 50,000,మూడోసారి 1,00,000 ప్రోత్సాహకం అందుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,ఎస్బీ సీఐ ఆదిరెడ్డి, ట్రాఫిక్ సీఐ హాలక్ష్మయ్య,డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య,టిప్పర్ల అసోసియేషన్ అధ్యక్షులు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చాంద్ పాషా,సెక్రటరీ రవీందర్ రావు, డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో సంపూర్ణ విలీనం చేయాలి

సూర్యాపేట టౌన్, మే 06, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రభుత్వంలో సంపూర్ణంగా విలీనం చేయాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి అన్నారు. బుధవారం ఆ యూనియన్ ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 2 వరకు ఒప్పుకున్న తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని, అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ చేయాలన్నారు. ఆర్టిసి కార్మికుల కుటుంబాలలో వెలుగు నింపాలన్నారు.



అంతకు ముందు మృతిచెందిన ఆర్టిసి ఉద్యోగులు, కార్మికులకు ప్రగాఢంగా నివాళులు అర్పించారు. సూర్యాపేట డిపో నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా డిపో చైర్మన్ గా గని, ట్రెజరర్ బాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, సెక్రటరీ భాస్కర్, అడిషనల్ సెక్రటరీ సావిత్రి, ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం శంకర్, రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి గొపనబోయిన శ్రీనివాస్, గని, భాను, రవి, రమేష్, వెంకటేశ్వర్లు, సావిత్రి, భాస్కర్, సునిత, రేణుక పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్‌గా కొత్త రఘుపతి బాధ్యతలు

కోదాడ, మే 06(మనం న్యూస్): ఏసిఎస్ పరిధిలోని దొరకుంట, మంగలితండా, నల్లబండ గూడెం గ్రామాల రైతుల సహకారంతో సొసైటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని చైర్మన్ కొత్త రఘుపతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిమిరియాల పిఎసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న కొత్త రఘుపతి. పిఎసిఎస్ పరిధి సర్పంచులు కొత్త రఘుపతిని పిఎసిఎస్ కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు.ఇట్టి కార్యక్రమంలో చిమిరియాల సర్పంచి కొత్త గురవయ్య, దొరకుంట సర్పంచి పాలకి సురేష్, నల్లబండగూడెం సర్పంచి అలసకాని భవాని శరబశ్వరరావు, మంగళ తండ సర్పంచి దారావత్ బాబ్జి, సీఈవో జొన్నలగడ కృష్ణ, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ రవాణా నిర్మూలనకు చెక్ పోస్టులు

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమైన ప్రాంతాలలో ఏడు అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్పోస్టులు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ చెక్ పోస్ట్ ల ద్వారా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానత వ్యక్తులకు కదలికలపై పూర్తిస్థాయి నిగా ఉంచామని అన్నారు. వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా, పీడీఎస్ బియం, ఇసుక, పశువుల అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిగా ఉంచి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడినట్లైతే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ చెక్ పోస్ట్ నందు పోలీస్ సిబ్బంది 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఎస్పీ వెంట కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, మోత ఎస్సై అజయ్ కుమార్, చెక్ పోస్ట్ విధులు నిర్వహణ సిబ్బంది ఉన్నారు.



# పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## 1వ వార్డు కౌన్సిలర్ కొసనం రాకేశ్‌రెడ్డి



చౌటుప్పల్, మే 6(మనం న్యూస్) : పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలోని 1వ వార్డు కౌన్సిలర్ కొసనం రాకేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బోదుల కౌసల్య- నర్సింహా దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని కౌన్సిలర్ రాకేశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ 1వ వార్డు అధ్యక్షులు సుర్కంటి చిన్నవెంకట్‌రెడ్డి, నాయకులు ఊదరి యాదయ్య, బొమ్మిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆరుట్ల యాదయ్య, హౌజింగ్ ఏఈ కళ్యాణి, వార్డు ఆఫీసర్ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సింగిల్‌విండో చైర్మన్‌గా దామోదర్‌రెడ్డి బాధ్యతలు

చౌటుప్పల్, మే 6(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు 2020 సంవత్సరంలో ఎన్నుకోబడిన కమిటీలనే పునరుద్ధరించాలని కొత్తగా ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం వచ్చే వరకు పాత కమిటీలనే కొనసాగించాలని అధికారులను ఆదేశించినందున రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు ఆర్‌సీ ఎన్‌ఓ 263/2025–సీ ప్రకారం సంఘం ఛైర్మన్‌గా బుధవారం చింతల దామోదర్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. సభ్యులుగా చెన్నగోని అంజయ్యగౌడ్, బోరెం నర్సిరెడ్డి, గుండెబోయిన రూపమ్మ, దూర్క కృష్ణ, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, బొడ్డు పద్మ, సప్పిడి వెంకట్‌రెడ్డి, బాతరాజు సాయిలు, పానుగోతు సూర, దౌడి బాలరాజు, దుబ్బాక శశిధర్‌రెడ్డిలు బాధ్యతలు స్వీకరించారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

జాజిరెడ్డిగూడెం, మే06(మనం న్యూస్) : ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే మద్దతు ధర లభిస్తుందని తాసిల్దార్ బి శ్రీకాంత్ అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం మండలం అడివేముల గ్రామానికి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేఖ బోయినపల్లి కృషితో మంజూరైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలకోట్ల.శైలేందర్. కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు అని రెడ్డి రాజేందర్ రెడ్డి, ఏపీఎం రాంబాబు, సీసీ గిరిబాబు, సంఘబంధం అధ్యక్షురాలు వజ్జ అండమ్మ, ఉప సర్పంచ్ వజ్జ రవి, కార్యదర్శి బోళ్ల భద్రమ్మ ,అమాలిలు. బొర్ర. శైలేందర్, రైతులు కొమ్మనబోయిన వెంకన్న, వజ్జ. పెద్ద రవి. పేరెల్లి ఉపేందర్. బండారి నాగరాజు.మన్నె సైదులు. మేడేబోయిన యాదయ్య. చెరుకు జగన్. ఏనుగుల వీరభద్రం. నోముల ఉప్పలయ్య. హమాలి మేస్త్రీలు:– బోళ్ల.శీను. ఏనుగుల రవి. శతకోటి వెంకన్న, గ్రామ ప్రజలు గ్రామ నాయకులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు

### ఎమ్మెల్యే మందుల సామేలు



తుంగతుర్తి: మే 6, (మనం న్యూస్) : సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదని ఎమ్మెల్యే మందుల సామేలు మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడుతూ.... వరంగల్ రైతు సమరభేరి సభలో సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పదేళ్ళు బీఆర్ఎస్ పాలనలో రైతులను నయవంచన చేసిన నాయకులే నేడు రైతు సమరభేరి పేరుతో సభలు పెట్టడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మీ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టుల్లో నీకు నీ చెల్లె కవితకు, బావకు, మీ అన్నకు ఎంత వాటా ఉందో ప్రజల ముందు చెప్పాలని సవాల్ విసిరారు. నాడు మలిదశ తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులను అణిచివేసి వారిని దూరం పెట్టి నీ కుటుంబం పదవులు అనుభవించి తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం లూటీ చేసిందని విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కేటీఆర్ కు తెలివి లేదని మాట్లాడిన వాటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నీ తోడబుట్టిన చెల్లెనే నీకు తెలివి లేదు? సోయి లేదనీ విమర్శిస్తుంటే సమాధానం చెప్పలేని దద్దమ్మవు నువ్వు రేవంత్ రెడ్డిని విమర్శిస్తావాని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఏం రోజైతే టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ అని పెట్టారో ఆ రోజే మీ బొంద మీరే తొవ్వుకొని అందులో మీరు పడ్డారని అన్నారు. రైతులను కాపాడడానికి ప్రాజెక్టులు కట్టింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. రేవంత్ రెడ్డిని, ప్రభుత్వంపై ఆచితూచి మాట్లాడకుంటే మీ వెంట పడతాం మిమ్మల్ని రాజకీయంగా వేటాడి సమాధి కడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు రేగటి రవి, వివిధ మండలాల సర్పంచులు, అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



చౌటుప్పల్, మే 6(మనం న్యూస్) : రైతుల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మార్కెట్ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల ఉపయోగార్థం మార్కెటింగ్‌శాఖ, రైతులకు టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, ఆటోమేటిక్ వడ్లు పట్టే యంత్రాలు, మాయిశ్చర్ మీటర్స్ అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. మార్కెటింగ్‌శాఖ ప్రాముఖ్యత నివేదిక, రైతుబంధు, రైతుభీమా, ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో ఇతర వాణిజ్య పంటల మార్పిడి, ఆయిల్ పామ్ సాగు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేశ్‌గౌడ్, మార్కెట్ వైస్‌ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పీఏసీఎస్ వైస్‌ఛైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఏడీఏ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, ఆర్ఐ సుధాకర్‌రావు, కోఆపరేటీవ్ బ్యాంకు మేనేజర్ భాగ్యశ్రీ, అధికారి సురేశ్, ఏఈఓ శ్రావ్య, డైరెక్టర్లు ఢిల్లీ చంద్రకళ, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరిసాయిలు, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ఏపీఎం యాదయ్య పాల్గొన్నారు.

## రైతును రాజు చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : మే 6,( మనం న్యూస్) : ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతును రాజును చేయాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్య ంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు మార్కెటింగ్ శాఖ ప్రగతి నివేదిక కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాతి ప్రభుత్వం నడుస్తుందని అన్నారు లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరివేసిన రైతులకు మద్దతు ధర కల్పిస్తూ సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామన్నారు సమావేశానికి ముందు జాతీయ గీతాలాపన అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ రంగంలో నూతన పరిజ్ఞానాన్ని రైతులకు పరిచయం చేశారు. అలాగే వ్యవసాయంలో ఏ పంటలు ఏ వాతావరణంలో పండించాలో అలాగే రైతు బీమా, సబ్సిడీ పథకాలు పంట



రుణాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాలకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి ,మద్దిరాల నూతనకల్ తహసిల్దారులు దయానందం, సబిత శ్రీనివాసరావులు, వ్యవసాయ శాఖ ఏడిఏ రమేష్ బాబు, మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేష్ కుమార్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, తుంగతుర్తి, మద్దిరాల ,నూతనకల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రేగటి రవి, పచ్చిపాల వెంకన్న నల్లు రామచంద్రారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు ,యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు చట్టాలపై అవగాహన కార్యక్రమం



అనంతగిరి మే 06 (మనం న్యూస్) : బాలల పరిరక్షణ కమిటీ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ నకరికంటి వీరభద్రమ్మ ఎల్లయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మిషన్ వాత్సల్య పథకం బాలల చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేశారని అన్నారు. అదేవిధంగా బాలల పరిరక్షణ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం ద్వారా అనాథ పిల్లలు వదిలివేయబడిన పిల్లలు రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అట్టి పిల్లలకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా నెలకు 4000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో బాలల హోమ్స్ ద్వారా ఆశ్రయం కల్పిస్తుందని అదేవిధంగా బాల కార్మికుల నిర్మూలన బాలలపై వేధింపులు ఇవే కాకుండా పిల్లల హక్కుల కోసం పూర్తిస్థాయిలో పనిచేస్తుందని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజని గ్రామ ఉపసర్పంచ్ గవిని రామకృష్ణ వెంకటేష్ వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు పొదుపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాల పై అవగాహన

కోదాడ, మే 06(మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వము నిర్వహిస్తున్న 99 రోజుల కార్యచరణ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక అమలు, రైతు వారోత్సవాలులో భాగముగా బుధవారము వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాల పై మార్కెట్ యార్డు కోదాడలో రైతు వారోత్సవాన్ని నిర్వహించినారు. ఈ సదస్సు కు ముఖ్యఅతిథిగా చైర్ పర్సన్ వేపూరి తిరుపమ్మ సుధీర్ పాల్గొని ప్రారంభించినారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, రైతులు పండించిన పంటలను మార్కెట్ యార్డులలో విక్రయించడం వలన మంచి ధర పోందవచ్చునని, కోదాడ యార్కెట్ కమిటిని రెగ్యూలర్ మార్కెట్గా మార్చుటకు తమ వంతు కృషి చేస్తామని తెలిపినారు. ఇట్టి కార్యాక్రమమునకు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పాలక వర్గ సభ్యులు, మున్సిపల్ వైస్ చైర్మన్, పి.ఏ.సి.యస్, చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతి నిదులు,సి. సహకార, బ్యాంకింగ్, వ్యవసాయ, ఉద్యానవన, పశువైద్యా శాఖల, అధికారులు, వ్యాపారులు, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు పాల్గోని మార్కెటింగ్ శాఖ కార్యకలా పాలు, అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు.

# ప్రభుత్వ భూమిలో యూనిట్ కార్యాలయం మార్పు

## - ఎంవీఐ జిలాని షేక్ వెల్లడి




కోదాడ, మే 6(మనం న్యూస్): ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని తమ్మరలో కొనసాగుతున్న యూనిట్ కార్యాలయాన్ని గుడిబండలోని ప్రభుత్వ భూమికి మార్చుతున్నట్లు మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ (ఎంవీఐ) జిలాని షేక్ తెలిపారు. ఈ మార్పు 06-05-2026 తేదీ నుండి అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు తమ్మరలో ఉన్న కార్యాలయం ప్రజలకు రాకపోకలలో ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో, సులభంగా చేరుకునేలా మరియు మెరుగైన వసతులు కల్పించే ఉద్దేశంతో గుడిబండలోని ప్రభుత్వ స్థలంలో కొత్తగా కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ మార్పుతో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల ప్రజలకు సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయని జిలాని షేక్ తెలిపారు. అలాగే, ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేయడం వల్ల దీర్ఘకాలికంగా మెరుగైన సదుపాయాలు కల్పించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇకపై అన్ని అధికారిక కార్యక్రమాలు గుడిబండలోని కొత్త కార్యాలయం నుంచే నిర్వహించబడతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఈ మార్పును వినియోగించుకొని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీల పట్టివేత




తిరుమల (మనంన్యూస్) : తిరు మలగిరి మండలశీ వెలిశాల ఎక్స్ రోడ్డు వద్ద తొర్రూర్ - వలిగొండ జాతీయ రహదారి పైన అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను పట్టుకొని పోలీసులు కేసు నమోదు చేశారని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెలిశాల ఎక్సు రోడ్ వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుశీ డగా తనిఖీలలో రెండు లారీలు ఇసుకను నింపుకొని రాజమండ్రి వైపు నుండి తొర్రూర్, తిరుమలగిరి మీదుగా హైదరాబాదుకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడి చేశామని తెలిపారు. ఇసుక రవాణాకు ఏలాంటి కాగితాలు లేకపోవడంతో కేసు నమోదు చేశామని తెలిపారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ విడుదల



నాగారం,మే 06,మనం న్యూస్ : నాగారం మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ మోడల్ స్కూల్ ఱ జూనియర్ కాలేజ్ లలో ఇంటర్మీడియట్ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ విడుదల అయింది అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎంపీసీ,బైపీసీ,సీఈసీ , ఏసిఈ గ్రూపులలో ప్రవేశాలు స్వీకరించబడుతున్నది. ప్రతి గ్రూపులో 40 సీట్లు కలవు. పదవ తరగతి ఫలితాల మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపులు జరుగుతాయి.తెలంగాణ మోడల్ స్కూల్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేయవచ్చు. దరఖాస్తుకు ఎటువంటి ఫీజు లేదు. మొబైల్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.నాగారం తుంగతుర్తి అర్వపల్లి మండల పరిధిలో గల విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## పిఎసిఎస్ చైర్మన్ గా సురేందర్ రెడ్డి భాధ్యతలు

జాజిరెడ్డిగూడెం, మే06 (మనం న్యూస్) : ఉమ్మడి జాజిరెడ్డిగూడెం మండలం పి ఎస్ ఎస్ చైర్మన్ గా కుంట్ల సురేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా యారాల ఇంద్రసేన రెడ్డి ,డైరెక్టర్ లుగా దేవరకొండ బాలయ్య,శిగ నసీర్, పెద్ది శ్రీనివాస్,కుంభం రణధీర్, రామావత్ సుందర్, వజ్జె రేణుక,కోట సోమలింగం, పాల్వాయి దీనమ్మ,బెల్లి యాదగిరి, జెట్టి విజయ్ కుమార్, బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని, రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు .ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆడిటర్ బడేసాబ్ గారు, సీఈఓ రామస్వామి గారు, సిబ్బంది శ్రీకాంత్, మహేందర్, శ్రీను, సైదులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

అనంతగిరి మే 06 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శాస్త్రవేత్తలే స్వయంగా ముఖాముఖి గా అవగాహన కల్పించే విధంగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రవేత్తలు బృందాలుగా ఏర్పడి ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపినట్లు మండల వ్యవసాయ అధికారి అందే సతీష్ తెలిపారు. దాన్లో భాగంగా మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలోని రైతు వేదిక నందు రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నుండి వ్యవసాయ శాస్త్రవేత్తలు ఏ రాములమ్మ ఎల్ కుమార్ పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానకాలం సీజన్ కు ముందు రైతులు విత్తన రకాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రసాయన ఎరువులు మితిమీరున మోతాదులో వాడటం వల్ల నేల సారం తగ్గుతుందని దీనివల్ల అనేక అనర్థాలకు దారితీస్తుందని రసాయనాలు పిచికారి చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నూతన వరి వంగడాలు సేంద్రియ వ్యవసాయం పంట మార్పిడి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నీటిని పొదుపుగా వాడుకుంటూ పంటల సాగును ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అన్వేష్ రాజా రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో రైతు వారోత్సవాలు




తిరుమలగిరి మే06 (మనం న్యూస్) : తిరుమలగిరి మార్కెట్ కార్యాలయంలో, మార్కెట్ కమిటీ పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాల కార్యక్రమాన్ని చైర్మన్ ఎలక్షన్స్ చామంతి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. రైతు వారోత్సకార్యక్రమం లో భాగంగా వ్యవసాయ ఉత్పత్తులు, బ్యాంక్ పంట ఋణాల పట్ల మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు గురించి రైతులకు చైర్మన్ చామంతి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు కొన్ని రకాలుగా సహకారం అందిస్తుందన్నారు. మొక్కజొన్న రైతుల కోసం ఈ సంవత్సరం ప్రభుత్వంతో మాట్లాడి తిరుమలగిరి మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏలాంటి అక్రమాలకు పాల్పడకూడదని హెచ్చరించారు. కమిషన్ ఖరీదారులు సక్రమంగా వ్యాపారం చేయాలని సూచించారు. ఈ ప్రాంత రైతుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన లివ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ రైతు సర్కార్ అని రైతులకు రుణమాఫీ పంటలు ఉండాల సౌకర్యం విత్తనాలు, ఎరువులు సబ్సిడీ సన్నాళ్లకు 500 బోనస్ ఉచిత కరెంట్ రైతు బీమా రైతు బంధు ఇలాంటి పథకాలతో రైతులను ఆదుకుంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పి ఎస్ సి ఎస్ కమిటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ, కోపరేటివ్ బ్యాంకు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

స్టేషన్ నారాయణపురం, మే 6, మనం న్యూస్: ఉపాధి హామీ కూలీలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మేళచెరువు ప్రాంతంలో పని చేస్తున్న ఉపాధి కూలీలు వేసవికాలం ఎండల తీవ్రత ఎక్కువ అవుతున్నందున ఉపాధి కూలీలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటూ నీటిని ఎక్కువగా తీసుకోవాలన్నారు. నీరసంగా ఉన్న వ్యక్తులు ప్రభుత్వం అందించనున్న ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను నీటిలో కలుపుకొని తీసుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డాక్టర్ల సలహా మేరకు పలు సూచనలను పాటించాలన్నారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లతోపాటు వాటర్ క్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె మల్లారెడ్డి, సురపల్లి వెంకటేష్, సభావత్ రఘునాయక్, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, చిలువేరు నరసింహ, భీమనపల్లి సైదులు, మందుగుల బాలకృష్ణ, ఎండి రహీమ్ షరీఫ్, గునుగంటి రాజు, బద్దుల మురళి, మారగొని శంకర్, ఎండి హర్షద్, పున్నం యాదగిరి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# శాలిగౌరారం మండలం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

## రైతు నూక గణేష్‌కు భారీ నష్టం



నల్లగొండ-మే 6 (మనం న్యూస్) : నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలం, పెర్కకొండారం గ్రామానికి చెందిన కోళ్ళ ఫాం రైతు నూక గణేష్ గారు తీవ్ర అన్యాయానికి గురయ్యారు. గత ఆదివారం వచ్చిన ఈదురుగాలులకు కరెంటు స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. కానీ అడ్లూర్ పరిధిలో ఉన్న లైన్మెన్ నిర్లక్ష్యం, సంబంధిత విద్యుత్ అధికారుల స్పందన లోపం కారణంగా గంటలు కాదు... రోజులు గడిచినా కరెంటు పునరుద్ధరణ జరగలేదు. దీంతో కోళ్ల ఫామ్‌లో తాగునీరు అందక, సుమారు 320 కోళ్లు మృతి చెందడం అత్యంత దురదృష్టకరం మాత్రమే కాదు – ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. రైతు కష్టాన్ని అర్థం చేసుకోని వ్యవస్థ వైఫల్యం ఇది. శాలిగౌరారం మండలం వ్యాప్తంగా పరిస్థితి ఇదే విధంగా ఉంది. లైన్మెన్లు తమ విధులు నిర్వర్తించకుండా, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని పనులు చేయించడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యం పూర్తిగా దెబ్బతింది. గ్రామాల్లో కరెంటు సమస్యలు రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఈ విషయం పై శాలిగౌరారం ఏఈ గారిని, నల్లగొండ డీఈ గారిని సంప్రదించినప్పటికీ సరైన స్పందన లేకపోవడం అత్యంత విచారకరం. బాధ్యతల నుండి తప్పించుకోవడం కాదు –ప్రజల సమస్యలపై స్పందించడం అధికారుల ప్రథమ కర్తవ్యం. కోళ్ళ మృతి చెందిన ఘటనపై తక్షణ విచారణ చేపట్టాలి అని గ్రామస్తులు కోరుతున్నారు. రైతు నూక గణేష్ గారికి పూర్తి నష్టపరిహారం వెంటనే అందించాలి. నిర్లక్ష్యం చేసిన ఏఈ, లైన్మెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. మండలంలో విద్యుత్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి, అత్యవసర సేవలను బలోపేతం చేయాలి. ఇంకా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోకపోతే, ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడం తప్పదని హెచ్చరిస్తున్నాము.

## మున్నూరు కాపు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా శ్రీరామ్

### హర్షం వ్యక్తం చేసిన తూడి జనార్దన్ పటేల్



నల్లగొండ --మే 6 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా మన మున్నూరు కాపు ముద్దుబిడ్డ యువకిశోరం బొమ్మ శ్రీరామ్ వైస్ చైర్మన్ గా ,అల్లం భాస్కర్ పటేల్ వైస్ చైర్మన్ గా నియమతులయ్యారు. వారిని నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం స్టేట్ కోఆర్డినేటర్ తూడి జనార్ధన్ పటేట్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం పై పిర్యాదు

నాగారం,మే 06,మనం న్యూస్ : నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఏఫ్.పి.ఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రంలో అక్రమాలు జరుగుతున్నాయంటూ వర్ధమానుకోట గ్రామానికి చెందిన పలువురు రైతులు బుధవారం జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేసారు.అమాయక రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని కొంతమంది దళారులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో కుమ్మక్కై మద్దతు ధర ఇవ్వకుండా తక్కువ ధరతో వడ్లు కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రం నుండి ట్రక్ చిట్టి తీసుకొని రైతుల పొలం దగ్గర నుండి నేరుగా మిలర్లకు ధాన్యం విక్రయిస్తున్నారని అన్నారు. ఈ చర్యల వలన రైతులు మద్దతు ధర పొందకుండా అమాయక రైతులు లక్షలలో నష్టపోతున్నారు.ఏఫ్.పి.ఓ కొనుగోలు కేంద్రం పై సమగ్రవిచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలనీ వారి పై చట్టపరమైన చర్యలు చేసుకోగలరని పిర్యాదు చేశారు.పిర్యాదు చేసిన వారిలో బండగొర్ల యల్లయ్య ఈదుల కిరణ్,బోయిని లింగమల్లు,లింగరాజు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన డీజీపీకి తుంగతుర్తి కాంగ్రెస్ ఏస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్ చంద్ర శుభాకాంక్షలు

నాగారం,మే 06,మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్ ని బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏస్సీ సెల్ అధ్యక్షుడు ఈదుల రమేష్ చంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు, ఈదుల.రమేష్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర పోలీసు శాఖను సమర్ధవంతంగా ముందుకు నడిపించాలని, ప్రజలు భద్రత,శాంతి భద్రతల పరిరక్షణలో మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. వేల్పుల సంజయ్,మోతె ప్రవీణ్, యుగేందర్,వెంకట్,విజయ్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

సూర్యాపేట , మనం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వంలో ఆడపడుచులకు అందించే కళ్యాణ లక్ష్మీ పథకం ఆడపిల్లలు ఉన్న ఇంటిలో వెలుగులు నింపుతోందని జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రవి అన్నారు.ఈ పథకం మునుపెన్నడూ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం త్వరిత గతిన అమలు చేస్తోందని వెల్లడించారు. బుధవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గం తిరుమలగిరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో బాగంగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరవోలు సోమిరెడ్డి సలహా మేరకు సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అడివెశీల గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆయన కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం బోయపల్లి రవి మాట్లాడుతూ ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మీ పథకం భరోసా కల్పిస్తోందని అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా గ్రామంలోని కళ్యాణ లక్ష్మీ పథకం లబ్ధిదారులు తాడూరి స్రవంతి, జలగం గంగమ్మ., బోయపల్లి యాదమ్మ,మాదగాని మౌనిక, శివరాత్రి ఎల్లమ్మలకు చెక్కులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల సైదులు, సీనియర్ నాయకులు బోయపల్లి సైదులు,శివరాత్రి వీరయ్య,మాదగాని అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సొమ్ము లూటీ చేస్తే చర్యలు శూన్యం

**యాదాద్రి భద్రాద్రి చత్తీస్గఢ్ పవర్ కొనుగోలో వందల కోట్ల అవినీతి**

**ప్రభుత్వాలు ఏదైనా రావు రెడ్డి ఒకటే**

**కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడం ద్వంద వైఖరికి నిదర్శనం**

**విలేకరుల సమావేశంలో వట్టే జానయ్య యాదవ్**




సూర్యాపేట మే 06 (మనం ప్రతినిధి) : ప్రజల సొమ్ము లూటీ చేస్తే ప్రభుత్వం మారిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి బి ఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలో విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసి యాదాద్రి. భద్రాద్రి. పవర్ ప్లాంట్ల నిర్మాణం చతిస్గడ్ పవర్ గోలు. వ్యవహారంలో వందల కోట్లు అవినీతి జరిగిందని ఇందులో ప్రధానంగా జగదీశ్వర్ రెడ్డి పాత్ర ఉందని జస్టిస్ మదన్ మోహన్ కమిటీ నిర్ధారించిందని గుర్తు చేశారు. అయినా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని సిబిఐ కి అప్పజెప్పడం వెనుక మతలబు ఏంటి అని ప్రశ్నించారు. రావు ప్రభుత్వం మారి రెడ్డి ప్రభుత్వం. వచ్చిందే తప్ప ప్రజల ఒరిగింది ఏమీ లేదన్నారు. అవినీతి జరిగిందని నిర్ధారణ అయినా రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ బదిలీ చేయడం చూస్తే. రెడ్డి. రావుల. బంధాన్ని గుర్తుచేస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అధిక శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ప్రభుత్వ పన్నులతో సమకూరిన ఆదాయాన్ని కాంట్రాక్టు ముసుగులో అవినీతికి పాల్పడటం ఏంటని ప్రశ్నించారు. టెండర్ ప్రక్రియతో మొదలు పెట్టాల్సిన పనులను తమ స్వలాభం కోసం మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి. నామినేషన్ ప్రక్రియ ద్వారా పనులు అప్పగించి వందల కోట్లు సంపాదించాడని స్పష్టం చేశారు. అదేవిధంగా 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని ప్రజలనీ మభ్యపెట్టి చతిస్గడ్ నుండి విద్యుత్ అధిక ధరకు కొనుగోలు చేసి వేల కోట్లు సంపాదించాలని దీని వెనక జగదీశ్వర్ రెడ్డి తో పాటు ఎంతోమంది పెద్ద నాయకుల హస్తం ఉందని తెలిపారు ఇప్పటికే దీనిపై జస్టిస్ మదన్ లోగో కమిషన్ అవినీతి జరిగిందని తేల్చిన చర్యలు తీసుకోకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం అవినీతిపరుడుని కాపాడుటానికే సిబిఐకి అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. మొన్న జరిగిన తమిళనాడు ఎన్నికల్లో డీఎంకే. అన్న డీఎంకే. వంటి కరుడుగట్టిన పార్టీలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ఒక దళిత బిడ్డ పార్టీ పెట్టిన కేవలం రెండు సంవత్సరాల్లోనే ఈ రెండు పార్టీలను మట్టి కలిపి ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ-ంబోతున్నాడని తెలిపారు. దీనిని బట్టి చూస్తే రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ లు ఏకతాటి పైకి వచ్చి బీసీలకు రాజ్యాధికారం అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నటానికి తమిళనాడు ఎన్నికలే నిదర్శనమని. వెల్లడించారు. ఇంతటి విజయాన్ని అందుకున్న టివి s. అధ్యక్షుడు దళపతి విజయ్‌కి సూర్యాపేట జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి మీ అక్బర్. పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజ్. జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల. టెన్ పాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య ఆత్మకూర్ మండల అధ్యక్షుడు బొల్లె సైదులు చాంప్ల లింగరాజు. ఉపేందర్ రఘు మోహన్ రమేష్ సైదులు మధు పాల్గొన్నారు.



# రెవిన్యూ సిబ్బంది సమయపాలన పాటించాలి

**సాదా బైనమా దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలి**

**కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి**

**ఆర్డీవో వేణు మాధవ్**

పెన్ పహాడ్ మే 06 (మనం న్యూస్):స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రెవిన్యూ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సమయపాల పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీవో వేణు మాధవ్ అన్నారు బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించి మాట్లాడారు సాదా బైనామా దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు కొనుగోలు కేంద్రంలో రైతులు తరలించిన ధాన్యాన్ని వేగవంతంగా కాంటాలు వేసి కాంటాలు వేసిన ధాన్యాన్ని లారీల ద్వారా కేటాయించిన మిల్లులకు వెంట వెంటనే తరలించాలని సూచించారు రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని తెలిపారు ప్రతి సోమవారం డివిజన్ రెవెన్యూ కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు





చిలుకూరు, మే 6 (మనం న్యూస్): రోడ్డు ప్రమాధంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం మండల పరిధిలోని సీతరాంపురం స్టేజీ వద్ద జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నారాయణపురం గ్రామంకు చెందిన పిల్లుట్ల నాగరాజు ఇంటి వద్ద నుండి హుజూర్నగర్ మండలంలోని కరక్కాయలగూడెం గ్రామంలోని తమ బంధువుల పెళ్ళికి బైక్ వెళ్తుండగా సీతరాంపురం స్టేజీ వద్ద కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపైకి ఎక్కుతుండగా ఒక్క సారి ఆర్టీసీ బస్సు రావడంతో బస్సు కిందకు బైక్ వెళ్ళింది. దీంతో నాగరాజు తలకు తీవ్ర గాయాలైనాయి. దీంతో వెంటనే 108లో చిక్సిత నిమిత్తం హుజూర్నగర్ ఏరియా వైద్యశాలకు తరలించారు. ఇట్టి విషయంపై బాదితులు పోలీస్ స్టేషన్లో ఏలాంటి ఫిర్యాధు చేయలేదు.

# నేరాలు నివారణకు పోలీసులకు సహకరించాలి




చిలుకూరు, మే 6 (మనం న్యూస్) : అక్రమ కార్యక్రమాలపై 100కు సమాచారం ఇవ్వండి, నేరాల నివారణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలి అని చిలుకూరు ఎస్సై హనుమ నాయక్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు చిలుకూరు పోలీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సామాజిక అంశాల పట్ల నేరాల నిర్మూలన పట్ల ప్రజల భాగస్వామ్య అవసరం పట్ల అవగాహన కల్పించారు. నేరాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని 100కు తెలియజేయాలని ఎస్సై సూచించారు. ప్రజల రక్షణలో పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు మహిళా వేధింపులు బాలల వేధింపుల పట్ల 112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. పండుగల నేపథ్యంలో ప్రజలంతా సోదరా భావంతో కలిసిమెలిసి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. అక్రమ రవాణాకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు.

# ఆర్టీసీ బస్సులన్నీ వాటర్ ట్యాంక్ సెంటర్ కు రావాలి

**నల్గొండ డిపో మేనేజర్‌కు మున్సిపల్ చైర్మన్ వినతి**

**సానుకూలంగా స్పందించిన అధికారులు**

నల్లగొండ –మే 6 (మనం న్యూస్) : చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, నల్గొండ నుండి వచ్చే లోకల్ బస్సులన్నింటినీ పట్టణంలోని వాటర్ ట్యాంక్ సెంటర్ వరకు నడపాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు బుధవారం నల్గొండ డిపో మేనేజర్ రమణకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత బస్టాండ్ పట్టణానికి దూరంగా ఉండటం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున లోకల్ బస్సులు వాటర్ ట్యాంక్ వరకు వచ్చి ప్రయాణికులను దింపడంతో పాటు, ఉదయం వేళల్లో అక్కడి నుండే ప్రయాణికులను ఎక్కించుకుని నల్గొండకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై డిపో మేనేజర్ రమణ సానుకూలంగా స్పందిస్తూ, రెండు రోజుల్లోనే ఈ సమస్యను పరిష్కరించి బస్సులను వాటర్ ట్యాంక్ వరకు నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట కౌన్సిలర్లు కటకం రమేష్, బుషిపాక వాసు, కో–ఆప్షన్ మెంబర్ కల్లెట్ల చంద్రకళ మారయ్య, నాయకులు గజ్జల కృష్ణారెడ్డి, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# నేడువిద్యుత్ సరఫరాకు అంతరాయం

చిలుకూరు మే 6 (మనం న్యూస్):చిలుకూరు సబ్ స్టేషన్ పరిధిలోని కొండాపురం గ్రామంలో రేపు 07-05-2026 ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది కారణం కొండాపురం కొత్త సబ్స్టేషన్కు 33 కెవి లైన్ లాగుతున్నారు మరియు 11కేవీ కొండాపురం లైన్ లో చెట్టు కొమ్మలు కొట్టె కార్యక్రమం వున్నది కావున ఇట్టి విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు మా యొక్క విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని ఏఈ శ్రీనివాసరావు కోరారు.

# అథ్లెటిక్స్ అభివృద్ధికి నల్గొండలో సింథటిక్ ట్రాక్

**క్రీడారంగానికి సువర్ణ అధ్యాయం**

**జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ**

నల్గొండ – మే 6 (మనం న్యూస్) : అథ్లెటిక్స్ డే సందర్భంగా జిల్లా యువజన, క్రీడల అధికారి మహమ్మద్ అక్బర్ అలీ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని క్రీడల అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు మరియు క్రీడాభిమానులందరికీ హృదయపూర్వక అథ్లెటిక్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండలోని మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియం లో అత్యాధునిక సదుపాయాలతో 8 లేన్ల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని తెలిపారు. గౌరవ జిల్లా కలెక్టర్ గారు మరియు మంత్రివర్యులు



కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సహకారంతో డీపీఆర్‌లు సిద్ధం చేయబడుతున్నాయని, రాబోయే రెండు మూడు నెలల్లో పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. నల్గొండ జిల్లా నుంచి ఎంతోమంది యువ క్రీడాకారులు అథ్లెటిక్స్ రంగంలో ప్రతిభ కనబరుస్తున్నప్పటికీ, సరైన శిక్షణా సదు- పాయాలు మరియు ఆధునిక ట్రాక్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని క్రీడాకారులకు అత్యుత్తమ వసతులు కల్పించాలనే లక్ష్యంతో 8 లేన్ల సింథటిక్ ట్రాక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ ట్రాక్ పూర్తయిన తరువాత జిల్లా క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ అందడంతో పాటు రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిల్లో మరింత మంది ప్రతిభావంతులైన అథ్లెట్లు ఎదిగే అవకాశాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా క్రీడారంగ అభివృద్ధికి ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని, అథ్లెటిక్స్ రంగానికి ఇది ఒక సువర్ణ అధ్యాయమవుతుందని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి మహమ్మద్ అక్బర్ అలీ పేర్కొన్నారు.

# అమ్మ జ్ఞాపకాలు చిరస్మరణీయం!

**రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ**

**భక్తిశ్రద్ధలతో సమాధి వేడుకలు**

**రుద్రాక్షలతో మాతృశ్రీకి నివాళులు**

**భారీగా తరలివచ్చిన భక్తులు**



ఝరాసంగం. మే. 06. మనం న్యూస్ : సంగారెడ్డి జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ సంస్థానానికి చెందిన మాతృమూర్తి మాతృశ్రీ అనసూయ మాత (అమ్మ) సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం అనసూయ మాత శివైక్యం పొందడంతో వారి సమాధి కార్యక్రమానికి మంత్రి రాజనర్సింహ హాజరై నివాళులర్పించారు. దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో అమ్మ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వేద పాఠశాల ఏర్పాటు చేసి వేద అధ్యయనానికి ప్రోత్సాహం ఇవ్వడం, విశ్వ మానవ ధర్మ ప్రచారం, ఆలయాల నిర్మాణం, వృద్ధాశ్రమ సేవలు, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి ఇటీవల కాలంలో ప్రభుత్వానికి భూమి ఇవ్వడం వంటి కార్యక్రమాలను ఆయన గుర్తు చేశారు. అంతకు ముందు మాతృశ్రీ అనసూయ మాతకు మంగళస్నానం, ఇష్టలింగ పూజ, రుద్రాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు దర్శన అవకాశం కల్పించారు. అనంతరం బర్దిపూర్ గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. మంగళవాయిద్యాలు, డప్పు చప్పుళ్లు, భజన సంకీర్తనల మధ్య అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగలా సాగింది. అమ్మ భక్తులు కన్నీటి పర్యంతమై రుద్రాక్ష మాలలతో సమాధి కార్యక్రమం నిర్వహించి నివాళులర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి, సిద్ధేశ్వరానందగిరి, దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం ఆధ్వర్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, వివిధ పార్టీల నాయకులు, ఆశ్రమాల పీఠాధిపతులు తదితరులు హాజరై అమ్మకు నివాళులర్పించారు.








## ధాన్యం కొనుగోలు సెంటర్లను మహిపాల్ రెడ్డి సందర్శన

నంగునరు మే 06 మనం న్యూస్ : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ముండ్రాయి కోనాయిపల్లి తిమ్మాయిపల్లి గ్రామాలలో మాజీ మంత్రివర్యులు స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశానుసారం ఈ రోజు కొనుగోలు సెంటర్లను పి.ఎ.సి.ఎస్ పాలమాకుల అధ్యక్షులు ఎల్లంకి మహిపాల్ రెడ్డి సందర్శించరు మాట్లాడుతూ రానున్న రోజులలో వర్షాలు వచ్చే సూచన ఉన్నందున రైతులు తమ ధాన్యాన్ని టార్పాలిన్లతో కప్పుకొని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

# సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్‌గా టీఎల్. సంగీత



సంగారెడ్డి, మే 06 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా టి.ఎల్. సంగీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెవెన్యూ శాఖ అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె సన్నిహితంగా పరిచయం చేసుకున్నారు. అడిషనల్ కలెక్టర్‌గా జిల్లా అభివృద్ధి, రెవెన్యూ పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని టి.ఎల్. సంగీత తెలిపారు.



# గ్లోకెం పరిశ్రమలో అగ్ని ప్రమాదం

**పరిశ్రమలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి దట్టంగా అలుముకున్న పొగ**

**ఫైర్ ఇంజిన్ తో మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది.**

**భయంతో పరుగులు తీసిన కార్మికులు**

ఐడిఎ బొల్లారం ,మే,06;(మనం న్యూస్) : బొల్లారం డివిజన్ పరిధిలో ఉన్న పారిశ్రామికవాడలోని గ్లోకెం ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిశ్రమలో బుధవారం ఉదయం 10 గంటల సమయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో దట్టమైన పొగలు అలుముకున్నాయి.దీంతో భయంతో కార్మికులు బయటికి పరుగులు తీశారు.వెంటనే అప్రమత్తమైన పరిశ్రమ వర్గాలు మంటలను అదుపులోకి తీసుకున్నారు మంటలు ఆర్పే సమయం లో పవిత్ర అనే కార్మికుడికి స్వల్ప గాయాలయ్యాయి.వెంటనే చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

**పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు అధికారుల అలసత్వం**

**స్థానికుల ఆరోపణ**

తరచూ వివిధ పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అధికారులు సరైన పర్యవేక్షణ లేకుండా పరిశ్రమలు నిర్వహించడంతో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ పక్కనే ఉన్న గడ్డపోతారం పారిశ్రామిక వాడలో రెండు పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు జరిగాయని బొల్లారంలో గ్లోకెం పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరగడం దీన్నిబట్టి చూస్తే ప్రమాదం జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయవలసిన అధికారులు చూసి చూడనట్టు గా వ్యవహరించడంతో తరుచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశ్రమల్లో తనిఖీలు చేస్తూ ప్రమాదాలు జరగకుండా నివారించాలని స్థానికులు కోరారు.

## గౌరారం ఎస్సైగా జే.ఆరోగ్యం బాధ్యతలు



వర్గల్ మే6 మనంన్యూస్: గౌరారం ఎస్సైగా జే.ఆరోగ్యం బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజల భద్రత ప్రథమ కర్తవ్యం అని ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించేందుకు దృఢ సంకల్పంతో పనిచేస్తానన్నారు. నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, యువతలో చట్టాలపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజలు పోలీసులతో సహకరించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.